APTEL /26/A1193

నేటి
ప్రతి క్షణం – ప్రజల కోసం
# శుభోదయ
తెలుగు దినపత్రిక




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 4 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 శనివారం 21 ఫిబ్రవరి 2026 వెల : 05/-

అనంతబాబు కేసులో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు

బాధితులకు

## ధైర్యం ఇచ్చాయి

న్యాయవాది ముప్పాళ్ల



2లో

# ఆ రోజు త్వరలోనే వస్తుంది

## ఢిల్లీ ఏఐ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు



- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026'లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్
- అమరావతి క్వాంటం వ్యాలీగా మారుతుందని ధీమా వ్యక్తం చేసిన సీఎం
- గూగుల్ రాకతో విశాఖ ఏఐ డేటా హబ్‌గా ఎదుగుతుందని వెల్లడి
- క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు తయారు చేసేలా ఏపీలో ఎకోసిస్టం
- ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామని స్పష్టీకరణ

(ఫిబ్రవరి 20) : ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి

2లో

అమెరికా ఆధ్వర్యంలోని కీలక కూటమిలో

## భారత్ చేరిక




2లో

(ఫిబ్రవరి 20) : రేర్ ఎర్త్ ఖనిజాల సరఫరా వ్యవస్థల భద్రత, కృత్రిమ మేధ అభివృద్ధి కోసం అమెరికా సారథ్యంలో ప్రారంభమైన ప్యాక్స్ సిలికా కూటమిలో శుక్రవారం భారత్ అధికారికంగా చేరింది. 15 రకాల

'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

## హైదరాబాద్ అనువైన ప్రదేశం

ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి



2లో

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష

(ఫిబ్రవరి 20) : మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని

ఎన్డీఏ సభ్యుల

## నిరసన

వైసీపీ చేసింది తప్పేనన్న ఛైర్మన్




అమరావతి, (ఫిబ్రవరి 20) : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ ఛాంబర్ వద్ద ఎన్డీఏ సభ్యులు నిరసనకు దిగారు. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో వైసీపీ సభ్యులు చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు హిందూమతాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఛైర్మన్‌కు తెలియజేశారు. ఇలాంటి చర్యను ఛైర్మన్‌గా మీరెలా అంగీకరిస్తారని ఎన్డీఏ సభ్యులు నిలదీశారు. దీనిపై స్పందించిన శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు.. వైసీపీ చేసింది తప్పేనని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. అయితే బహిరంగంగా క్షమాపణలు చెప్పించి, లెంపలేసుకునేలా చర్యలు తీసుకోవాలని కూటమి సభ్యులు డిమాండ్

2లో

ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై

## పురందేశ్వరి ఫైర్

- ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ తీరుపై బీజేపీ ఎంపీ పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం
- రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపణ
- అంతర్జాతీయంగా భారత్‌ను అవమానించడానికే ఈ చర్యలని విమర్శ
- రాజకీయాలు చేయొచ్చు కానీ దేశ గౌరవాన్ని తగ్గించొద్దని హితవు



(ఫిబ్రవరి 20) : కాంగ్రెస్ పార్టీ తీరు దేశానికి తీవ్ర అవమానకరంగా ఉందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. భారత్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఏఐ సమ్మిట్‌ను నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రం గందరగోళం సృష్టించిందని ఆమె మండిపడ్డారు. దేశ గౌరవాన్ని పక్కనపెట్టి, అంతర్జాతీయ వేదికపై భారత్‌ను అగౌరవపరిచేలా వ్యవహరించిందని

2లో

## దేవుడంటే భక్తి లేదు, భయం లేదు

జగన్ అండ్ కో పై లోకేశ్ ధ్వజం



అమరావతి, (ఫిబ్రవరి 20) : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నారా లోకేశ్ మాట్లాడుతూ.. 'శ్రీవారికి చేసిన మహాపాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీకు దేవుడంటే భక్తి లేదు, భయం లేదు. హిందువుల మనోభావాలంటే లెక్క లేదు. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలను అక్కడే విసిరేసి వెళ్లిపోవడం క్షమించరాని పాపం. వెంకన్న స్వామితో పెట్టుకోవద్దు జగన్' అని నారా లోకేశ్ ధ్వజమెత్తారు.

# అనంతబాబు కేసులో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు బాధితులకు ధైర్యం ఇచ్చాయి

రాజమండ్రి, (ఫిబ్రవరి 20) : వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుపై ఈ రోజు (శుక్రవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసు దర్యాప్తులో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలపై న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు స్పందించారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఉన్న బడుగు, బలహీన వర్గాలకు మనోధైర్యం ఇచ్చేవిధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అత్యంత కిరాతకంగా హత్య చేసి, డోర్ డెలివరీ చేశారని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వ అండదండలతో అప్పటి పోలీసులు సుబ్రహ్మణ్యం హత్య కేసును నీరుగార్చారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని మృతుడు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు వినతిపత్రం అందజేశారని అన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి సుబ్రహ్మణ్యం కేసులో సిట్ విచారణకు ఆదేశించిందని తెలిపారు. ఆ తర్వాత ట్రైల్ విచారణ ఆపాలని అనంతబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారని అన్నారు. ఈ క్రమంలో అనంతబాబుకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలిందని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు చెప్పుకొచ్చారు. సుప్రీంకోర్టు బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా భరోసా ఇచ్చేలా మాట్లాడిందన్నారు. ఏపీ హైకోర్టు జోక్యం చేసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించిందని తెలిపారు. ప్రత్యేక న్యాయమూర్తితో విచారణ జరపాలని, నవంబర్ 30వ తేదీ లోపు విచారణ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని అన్నారు. అనంతబాబుకు సహకరించినఅప్పటి పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు డిమాండ్ చేశారు.

# హ్యూమన్ రైట్స్ తిరువూరు మండల ప్రసిడెంట్‌గా సిరికొండ నాగేశ్వరరావు (అభి) నియామకం



తిరువూరు:పిబ్రవరి 20 : తిరువూరుకు చెందిన పరిపూర్ణ బాలబాలికల ఆశ్రమం నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) ను ఎంఆర్ హ్యూమన్ రైట్స్ యాంటి కరప్షన్ అసోసియేషన్ తిరువూరు మండల ప్రసిడెంట్‌గా నియమించారు. ఈ నియామకాన్ని సంస్థ జాతీయ అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి మరియు జాతీయ బోర్డు ఆఫ్ డైరెక్టర్ రొడ్డా తిరుపతయ్య అధికారికంగా ప్రకటించారు. సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషిస్తూ, అనాథ చిన్నారుల సంరక్షణలో ముందుండే వ్యక్తిగా పేరుగాంచిన నాగేశ్వరరావుకు ఈ పదవి రావడం తిరువూరు ప్రాంతానికి గర్వకారణంగా మారింది. పరిపూర్ణ బాలబాలికల ఆశ్రమం ద్వారా అనేక చిన్నారులకు ఆశ్రయం, విద్యా సహాయం, ఆహారం, వైద్య సహాయం అందిస్తూ సమాజంలో తనదైన గుర్తింపు సాధించాడు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళల హక్కుల పరిరక్షణ, బాలల సంక్షేమం, అవినీతి వ్యతిరేక పోరాటం, సామాజిక న్యాయం సాధనలో నాగేశ్వరరావు మరింత చురుకైన పాత్ర పోషిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం, అన్యాయానికి గురైన వారికి న్యాయ సహాయం అందించడం, అవినీతి ఘటనలపై చట్టబద్ధంగా పోరాటం చేయడం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సంస్థ, ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం మరియు బాధితులకు న్యాయ పరిరక్షణ అందించడాన్ని ప్రధాన లక్ష్యంగా కొనసాగిస్తోంది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు. సమాజంలో న్యాయం, సమానత్వం, అవినీతి రహిత వ్యవస్థ కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# డిప్యూటీ డైరెక్టర్ సదారావుకు ఎన్ యూ జే (ఇండియా) న్యూఢిల్లీ నేతల ఘన సత్కారం

## –జర్నలిస్టుల అభ్యున్నతికి సహకారం కొనసాగాలి




విజయ వాడ, ఫిబ్రవరి 20: సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావును నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా), న్యూఢిల్లీకి చెందిన సంఘ నాయకులు విశాఖపట్నం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఇటీవల విశాఖపట్నం పర్యటనకు వచ్చిన సందర్భంగా సంఘ నేతలు బడే ప్రభాకర్, ఎన్. నాగేశ్వరరావు, ఉన్ని కృష్ణలు ఆయనకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి గౌరవాభివందనం తెలిపారు. ఈ సందర్భంగా సదారావు గతంలో ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో అక్రిడిటేషన్ జారీ ప్రక్రియ విషయంలో తన విధులను అంకితభావంతో, పారదర్శకంగా నిర్వహించిన సేవలను సంఘ నాయకులు అభినందించారు. జర్నలిస్టుల పట్ల ఆయన చూపిన సహకారం, సేవాభావం ప్రశంసనీయమని బడే ప్రభాకర్ పేర్కొన్నారు.అదేవిధంగా విశాఖపట్నం రీజియన్ పరిధిలోని జర్నలిస్టుల సంక్షేమం, అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని మరింత చురుకుగా సేవలందించాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఎన్యూజేఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో శాఖ ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తుందని, మీడియా వర్గాలతో సమన్వయంతో పనిచేస్తూ వారిఅభ్యున్నతికి కృషిచేస్తామని డిప్యూటీ డైరెక్టర్ సదారావుఈసందర్భంగా పేర్కొన్నట్లు సమాచారం.

# పేద బడుగు బలహీన వర్గాలకు ఇళ్ల పట్టాలు పొల్యూషన్ సర్టిఫికెట్ ఇవ్వాలి

## అసెంబ్లీలో డాక్టర్ చదలవాడ

పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట. ఫిబ్రవరి 20 : పేద బడుగు బలహీన వర్గాల వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని అసెంబ్లీలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడారు. శుక్రవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బడుగు బలహీన వర్గాల వారికి పట్టాలు మంజూరు చేయలేదని వాళ్లకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వట్లేదని అన్నారు. కలెక్టర్ ,ఆర్డిఓ, ఎమ్మార్వో ఈ విషయం పట్టించుకోవడంలేదని అన్నారు.

# 'ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం.. హైదరాబాద్ అనువైన ప్రదేశం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

# ఆ రోజు త్వరలోనే వస్తుంది

ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

# ఎన్డీఏ సభ్యుల నిరసన.. వైసీపీ చేసింది తప్పేనన్న ఛైర్మన్

చేశారు. నిరసనలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, స్వామి, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర తదతరులు పాల్గొన్నారు. కాగా, నేడు ఏపీ శాసనమండలిలో టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని వైసీపీ ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఛైర్మన్ తిరస్కరించారు. దీంతో సభలో వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. వేంకటేశ్వరస్వామి ఫొటోలు, ప్లకార్డులతో ఛైర్మన్ పోడియంను చుట్టుముట్టి నిరసన చేపట్టారు. వైసీపీ తీరుపై మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని.. వైసీపీ సభ్యులకు బుద్ధుందా? అని ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ఆందోళనతో ఛైర్మన్.. సభను వాయిదా వేశారు.

# అమెరికా ఆధ్వర్యంలోని కీలక కూటమిలో భారత్ చేరిక

లాంథనైడ్స్, స్కాండియమ్, యిట్రియమ్ ఖనిజాలను రేర్ ఎర్త్ ఖనిజాలని పిలుస్తారు. సెమీకండక్టర్, కృత్రిమ మేధ రంగాలకు ఈ ఖనిజాలు అత్యంత కీలకం. అధిక ఖర్చుతో కూడుకున్న సంక్లిష్టమైన ప్రక్రియలతో వీటిని వెలికి తీస్తారు. ఈ ఖనిజాలపై చైనా అధిపత్యాన్ని సవాలు చేసేందుకు అమెరికా ప్యాక్స్ సిలికా కూటమిని ప్రారంభించింది. ప్రస్తుతం జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో భారత్ ఈ కూటమిలో చేరింది. ఈ సందర్భంగా కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి స్పందించారు. భారత ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ రెండు రంగాలకు సంబంధించి పూర్తిస్థాయి వ్యవస్థ దేశంలో అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. ఈ దిశగా ప్యాక్స్ సిలికా కూటమి ఉపకరిస్తుందని చెప్పారు.

# ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పడంపై పురందేశ్వరి ఫైర్

ఆరోపించారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ.. "భారత్ తన సాంకేతిక నాయకత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే సమయంలో, రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మిట్ వేదిక వద్ద చొక్కాలు విప్పి గందరగోళం సృష్టించారు. అంతర్జాతీయంగా మన దేశాన్ని అవమానించడానికే ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడ్డారు," అని పురందేశ్వరి పేర్కొన్నారు. భారత్ ఒక టెక్నాలజీ దిగ్గజంగా ఎదిగేందుకు కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటి ప్రవర్తన దేశ పతనానికి దారితీస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "రాజకీయ వ్యతిరేకత ఉండొచ్చు, కానీ దానికోసం దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా దిగజార్చడం సరికాదు. ఇలాంటి చర్యలను భారత్ సహించదు" అని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# మెడికల్ మాఫియా పై కమ్యూనిస్టు పార్టీ ధోనేపూడి శంకర్ మాస్ వార్నింగ్

తిరువూరు:పిబ్రవరి 20 :- తిరువూరులో మీడియా సమావేశం నిర్వహించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనేపూడి శంకర్.రాష్ట్రంలో మెడికల్ మాఫియా పెట్రేగిపోతుంది కరోనా సమయంలో ఐసిఎంఆర్ నిబంధనలకు వ్యతిరేకంగా కాలం చెల్లిన మందులను విక్రయించడం చూసాము.

రాష్ట్ర వ్యాప్తంగా 44వేల మెడికల్ షాపులు ఉన్నాయి. 122 షాపుల్లో మాత్రమే అక్రమాలు జరిగాయంటూ ఆపరేషన్ గరుడ,ఈగల్ అంటూ గుర్తించారు.కేవలం 9షాపుల పైనే కేసులు నమోదు చేసి అవనిగడ్డలో ఒక షాపును సీజ్ చేశారు.ఆ షాపుకు ఉత్తరాఖండ్ నుండి కృష్ణాజిల్లా డ్రగ్ కంట్రోల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న కొండపల్లి బుజ్జి సప్లై చేశాడు.అతని పాత్ర ఉందని గుర్తించి కేసు నమోదు చేసిన పోలీసులు.మెడికల్ ముసుగులో డ్రగ్ మాఫియా దోపిడీ చేస్తుందని మండిపడ్డారు.ఫిబ్రవరి 28న రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ముందర ఆందోళన కార్యక్రమం చేపడుతున్నాం.డ్రగ్ కంట్రోల్ బోర్డ్ ప్రతి మెడికల్ షాప్ నుండి 20వేలు వసూలు చేస్తుంది.మామూళ్ల మత్తులో డ్రగ్ కంట్రోల్ ఉందనడానికి ఇదే నిదర్శనం అన్నారు.మెడికల్ మాఫియాకు ఇదే మా హెచ్చరికని ఎవరు తప్పు చేసిన కమ్యూనిస్టు పార్టీ నిలదీస్తుంది.పేదలకు నివేశన స్థలాల పేరిట 3,2 సెంట్లు అంటూ జీవో రిలీజ్ అయ్యింది.చంద్రబాబు ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు.ఉగాది నాటికి ఇస్తామని చెబుతున్నారు కానీ ఎటువంటి ప్రయత్నం జరగట్లేదు.తిరువూరులో టిడ్కో ఇళ్ళలో ఎంటువంటి పురోగతి లేదన్నారు.

# కోరుకొండలో 'గోదావరి ఫ్లెక్సీ' నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన రామసేన అధ్యక్షులు 'కంబాల శ్రీనివాసరావు'










కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) :తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ ప్రధాన రహదారిలోని రామసేన కార్యాలయం వెనకల గోదావరి ఫ్లెక్సీ నూతన వ్యాపారాన్ని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శుక్రవారం ప్రారంభించారు. ముందుగా ఆయనకు షాపు యజమానులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. షాప్ తో పాటు, ఫ్లెక్స్ ప్రింట్ మిషనరీని బటన్ నొక్కి ప్రారంభించారు. 1,116 రూపాయలు బోని కొట్టి, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని కంబాల శ్రీనివాసరావు యజమానులను దీవించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో పోలీసులు పల్లెనిద్ర






గోకవరం-నేటిసుబోదయ : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ కిషోర్ ఉత్తర్వులు ప్రకారం గోకవరం మండలం, కొత్తపల్లి గ్రామం లో నార్త్ జోన్ డి.ఎస్.పి వై.శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోరుకొండ సిఐ ఎస్.వి.వి.ఎస్ మూర్తి గోకవరం పవన్ కుమార్ పల్లెనిద్ర లో భాగంగా కొత్తపల్లి గ్రామ ప్రజల తో ఇంట్రాక్ట్ అయి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని వాటి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామలో గల ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, యువత గంజాయి వంటి చెడు వ్యాసనాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణ లో గ్రామ ప్రజలు భాగం కావాలని పలు సూచనలు చేసి, సైబర్ క్రైమ్ వంటి నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం నార్త్ జోన్ డి.ఎస్.పి వై. శ్రీకాంత్, కోరుకొండ సిఐ. ఎస్.వి.విఎస్ మూర్తి, గోకవరం ఎస్.ఐ పవన్ కుమార్ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, యువకులు గ్రామ సభ్యులతో కలిసి గ్రామం లో గస్తీ నిర్వహించారు.

# తెల్లం బాలరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్సీపి నాయి బ్రాహ్మణ నాయకులు చిప్పాడ నరసింహారావు




జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 20 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు సమన్వయకర్త తెల్లం బాలరాజుని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయి బ్రాహ్మణ విభాగ అధ్యక్షులు చిప్పాడ నరసింహారావు వెంకన్న ఉప్పలపు నాగేశ్వరరావు మల్లవరపు నాగపొసు సిలారపు మంగారం ప్రశాంత్ రాజ్ ఉప్పలపు మధు సూది కొండల ఆదినారాయణ బల్లంకి శ్రీను అనంతరం చిప్పాడ నరసింహారావు బాలరాజు తో 2019 నుండి 2024 వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మలకు జరిగిన మేలు గురించి వివరించారు 2029 ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో ఉన్న నాయి బ్రాహ్మణ అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెల్లం బాలరాజు గెలుపులో నాయి బ్రాహ్మణులు కీలకపాత్ర పోషిస్తామని తెలియజేశారు

# మహిళా మార్ట్ లో అవినీతిపై సమగ్ర ఎంక్వైరీ చేయాలి




చింతలపూడి ఫిబ్రవరి 20 నేటి శుభోదయ ప్రతినిధి (కోసనం ప్రేమ్ కిరణ్) :చింతలపూడి మహిళా మార్ట్లో నలబైఎనిమిది లక్షల రూ భారీ అవినీతి సమగ్ర ఎంక్వైరీ చేయాలి తొలగించిన వివో ఏ ఈదర సరితను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెలుగు వివోఏల మరియు మెప్మా ఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాషిణి డిమాండ్ లో మహిళల ఆర్థిక స్వావలంబన కోసం సుమారు నలబైఎనిమిది రూ లక్షల పెట్టుబడితో ప్రారంభించిన మహిళా మార్ట్ ప్రస్తుతం అవినీతి నిర్లక్ష్యం మరియు అక్రమాల కేంద్రంగా మారింది వేలాది మహిళలు తమ కష్టార్జిత డబ్బును నమ్మకంతో పెట్టుబడిగా పెట్టగా ప్రస్తుతం మార్ట్లో కేవలం నాలుగు లక్షలు రూ విలువైన సరుకులు మాత్రమే ఉండటం అత్యంత అనుమానాస్పదం మరియు తీవ్రమైన ఆర్థిక అక్రమాలకు నిదర్శనం సుమారు నలబైనలుగు లక్షలు రూ విలువైన సరుకులు మరియు నిధులు ఎక్కడికి వెళ్లాయో ఇప్పటివరకు ఎటువంటి లెక్కలు చూపకపోవడం మహిళలతో జరిగిన ఘోర మోసం మహిళలకు లాభాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క రూపాయికూడా ఇవ్వకపోవడం అధికారుల వైఫల్యం మరియు బాధ్యతారాహిత్యం మహిళలు అవసరాల కోసం మార్ట్కు వచ్చినప్పటికీ సరుకులు లేకపోవడంతో వెనుదిరిగి వెళ్తున్నారు ఇది మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రభుత్వంపై మరియు వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే చర్య అదేవిధంగా గణిజర్ల గ్రామానికి చెందిన వివోఏ ఈదర సరితను రాజకీయ ఒత్తిళ్లతో అక్రమంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోంది అనుమతి లేకుండా కొత్త గ్రామ సంఘాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధం అయినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్రంగా ఖండించదగిన విషయం ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న అవినీతి మరియు అక్రమాలను తక్షణమే బయటపెట్టి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి వెలుగు వివోఏల ఆర్పీల సంఘం ప్రధాన డిమాండ్లు మహిళా మార్ట్లో నలబైఎనిమిది రూ లక్షల పెట్టుబడులపై విజిలెన్స్ లేదా ఉన్నత స్థాయి విచారణ జరపాలి నలబైనలుగు లక్షల రూ నిధుల మాయం పై బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి మహిళలకు రావలసిన లాభాలను వెంటనే చెల్లించాలి మహిళా మార్ట్ను తక్షణమే పునరుద్ధరించాలి వివోఏ ఈదర సరిత అక్రమ తొలగింపును వెంటనే నిలిపివేయాలి బాధ్యులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే వెలుగు వివోఏల సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు ఆందోళనలు మరియు నిరసనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము మహిళల హక్కుల కోసం చివరి వరకు పోరాటం చేస్తాము, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వీఎస్ఎన్ నారాయణ మెప్మా అర్పిల సంఘం అధ్యక్షులు ఝాన్సీ కార్యదర్శి కృష్ణవేణి రాజేశ్వరి కుమారి వివో ఏల సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ వసంత కార్యదర్శి పద్మ కోశాధికారి సుమలత సురేష్ ఆమెని కృష్ణకుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి నిధులు రాబట్టండి



నేటి శుభోదయ - వెలుగోడు, నంద్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 న్యూస్ : గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు సొంత నిధులను సమకూర్చుకొనుటకు , ఆదాయ వనరుల మార్గాలను కనుగొనాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సూచించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి ఆధ్వర్యములో శుక్రవారం వెలుగోడు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరము నందు మండలములోని పంచాయితీ అభివృద్ధి అధికారులకు (1 నుండి 5 గ్రేడ్ లు) మరియు అన్ని సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్ లకు సొంత ఆదాయ వనరులు సమాకుర్చుకొనుట , బంగారు పంచాయతీ పోర్టల్ అను అంశముపై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమము జరిగింది. ఖాళీ స్థలాల పై ఎల్ ఒ సి ఇవ్వకుండా చూడాలని, ఆస్థి బదలాయింపుకు కూడా చలానా కట్టించుకోవాలని వెలుగోడు మేజర్ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి నరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎం పి డి ఒ మురారి పాల్గొన్నారు.

# హెరిటేజ్ సంస్థ పై విష ప్రచారం దుర్మార్గం

**- హెరిటేజ్ సంస్థపై జగన్ కు అక్కాసు - హెరిటేజ్ సంస్థను దెబ్బతిస్తే కుట్ర సిగ్గుచేటు - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపటు**



నేటి శుభోదయ,అమరావతి ఫిబ్రవరి 20, హెరిటేజ్ సంస్థ 35 ఏళ్లుగా ఎటువంటి మచ్చ లేకుండా నడుస్తున్న హెరిటేజ్ సంస్థ పై జగన్ తన అక్కాసును వెళ్లాగకుతున్నాడని. హెరిటేజ్ పై విష ప్రచారం. తప్పుడు ఆరోపణలతో హెరిటేజ్ ప్రతిష్టలు దెబ్బ తీసే వైసిపి కుట్ర చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రవేష్ మండిపడ్డారు అమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెరిటేజ్ పై తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటు అన్నారు ఫుడ్ సేఫీ నిబంధనలు పాటిస్తూ దేశంలోనే ప్రమీయం బ్రాండ్ గా హెరిటేజ్ సంస్థ గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. హెరిటేజ్ సంస్థ పై వైసిపి పేటియం బ్యాచ్ నిరాతర ఆరోపణలు విష ప్రచారం చేయటం దుర్మార్గమని ఆయన విమర్శించారు హెరిటేజ్ ఎప్పుడు ట్యాంకర్లు తో నెయ్యిని సప్లై చేయలేదని కేవలం కస్టమర్ మార్కెటింగ్ మాత్రమే చేస్తుందని ఆయన తెలిపారు. హెరిటేజ్ పై మండలిలో చర్చ జరగనివ్వడం లేదని. 2026, ఫిబ్రవరి 10 వరకు ఇందాపూర్ డెయిరీని హెరిటేజ్ కు మ్యానిఫ్యాక్చరింగ్ సంస్థగా చూపించారని. నెయ్యి వ్యవహారాల్లోకి ఇందాపూర్ డెయిరీ ఎంటరైందని ల్యాబ్ రిపోర్టులు నెగిటివ్ గా రావడంతో 2016లో ఇందాపూర్ డెయిరీ డిస్ క్వాలిఫై అయిందని అంటే దాని అర్థం కల్తీ జరిగిందనేగా డిస్ క్వాలిఫై అయిన 3 నెలల్లోనే 2016 ఏప్రిల్ 26న ఇందాపూర్ కు మళ్లీ అర్హత కల్పించారని ఆయన విమర్శించారు 2018, నవంబర్ 27న ఇందాపూర్ కు టెండర్ దక్కిందని కేజీ నెయ్యి రూ.321కే ఆర్డర్ వేశారని ఆయన విమర్శించారు ఇందాపూర్ కు మళ్లీ 2025 డిసెంబర్ 16న టెండర్ ఖరారైందని గతంలో కేజీ నెయ్యి రూ.320కి అమ్మిన ఇందాపూర్ డెయిరీ ఇప్పుడు కేజీ నెయ్యి రూ.650కి అమ్ముతుందని, కేంద్ర ఆధీనంలోని ల్యాబ్ రిపోర్టులతో నెయ్యి ట్యాంకర్లు టీటీడీకి రావాలి. ఇది మొదటి నుంచి టీటీడీకి ఉన్న సంప్రదాయం భోలే బాబా అసలు పేరు హర్ష్ ఫ్రెష్ డెయిరీ 2018 జూన్ 26న భోలేబాబాకు టెక్నికల్ క్వాలిఫికేషన్ ఇస్తూ బాబు హయాంలో టీటీడీ బోర్డు తీర్మానం చేసిందని ఆయన తెలిపారు స్వయంగా భోలేబాబా ప్లాంట్ ను పరిశీలించినట్లు టెక్నికల్ క్వాలిఫైడ్ గా నిర్ధారించినట్లు టీటీడీ తీర్మానంచేసిందని ఆయన తెలిపారు కల్తీ నెయ్యిని లడ్డు ప్రసాదంలో వాడారని సిబిఐ సీట్ చెప్పిందని. అబద్ధాలు మోసాలతో దేవుడితో జగన్ చలగాటం ఆగుతున్నాడని ఆయన విమర్శించారు.

# ఉద్యోగుల డిమాండ్ల సాధన కై మళ్ళీదీక్షలు

నేటి శుభోదయ- వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 20 న్యూస్ :సహకార సంఘ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెలుగోడు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నందు రైతుల మద్దతుతో వెలుగోడు బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘ ఉద్యోగులు నిరవధిక సమ్మెలో శుక్రవారం పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక పిలుపు మేరకు వెలుగోడు బ్రాంచ్ పరిధిలోని, వెలుగోడు సహకార సంఘం, రేగడ గూడూరు సహకార సంఘం, మద్దూరు సహకార సంఘం, పరమటూరు సహకార సంఘం లో పనిచేస్తున్న ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. సంఘ ఉద్యోగులు మాట్లాడుతూ మా సహకార సంఘ ఉద్యోగుల కోరికలను తీర్చగలరని గత కొద్ది రోజులుగా దశలవారీగా సమ్మెను కొనసాగించాము. అయితే ప్రభుత్వము నుంచి గాని పై అధికారుల నుంచి గాని ఎలాంటి హామీ రాకపోవడంతో , మళ్ళీ నిరవధిక సమ్మెలోనే కొనసాగాలని రాష్ట్ర నాయకత్వం ఆదేశాల తో సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, సహకార సంఘంలో పనిచేసే ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని , సహకార సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగులు మరణిస్తే 20 లక్షల రూపాయలు ఇవ్వాలని, డీఎల్ఈసి లేదా ఎస్ ఎల్ ఈ సి ఏర్పాటు చేసి జీతభత్యాలను చెల్లించాలని, జీతాల డ్యూటి పద్దు లను రద్దు చెయ్యాలి, రుణాలను సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే విధంగా ఇవ్వాలని,పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, ప్రస్తుతం సహకార సంఘంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను సీనియార్టీ ప్రాతిపదికన సీఈవోలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సి ఈ ఓ లుకృష్ణమోహన్ , ముర్తుజావలి, జంబులయ్య , గోపాల్, కిరణ్ కుమార్, విజయకుమార్,శ్రీకాంత్ , రాము నాయక్, సురేష్ రెడ్డి, జనార్ధన్ ఆచారి, రామకృష్ణుడు, పవన్ కళ్యాణ్ రెడ్డి, రైతులు విజయకుమార్ , వెంకటస్వామి , కృష్ణారెడ్డి ఆనంద్ కుమార్ రెడ్డి , విజయ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 25న మెగా జాబ్ మేళా..!

మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 20 ;నేటి శుభోదయ :డిపార్ట్మెంట్ ఆఫ్ స్కీల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సంయుక్త అధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఈ నెల 25 న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజి రావు, ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస రావు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్.కే.బి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ జాబ్ మేళాను నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ, యువకులందరూ పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయని, విద్యార్హతను బట్టి జీతం ఉంటుందని చెప్పారు. ఔత్సాహిక యువతీ, యువకులు మరిన్నీ వివరాలకు ఫోన్ నంబర్లు 78427 47682, 94921 58153 లకు సంప్రదించాలని కోరారు.

# 'యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతానికి ప్రజల సహకారం అవసరం'

**- మహేంద్రవరం రూరల్ -- 64,123లో 31,624 (49.32%)**
**- నల్లజర్ల -- 29,271లో 16,728 (57.15%)**
**- దేవరపల్లి -- 27,281లో 16,779 (61.50%)**
**- రాజానగరం -- 38,760లో 25,149 (64.88%)**
**- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణగ్రామ/స్వర్ణవార్డ్ శాఖ ఆధ్వర్యంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు విధాన రూపకల్పన, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, లబ్ధిదారులకు సేవలు ముందస్తుగా అందించేందుకు అవసరమైన సమగ్ర డేటాను సేకరించడం ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే ఆర్.టి.జి.ఎస్. డేటాను పూర్తి స్థాయిలో సక్రమంగా నమోదు చేసి దాని నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమన్నారు. ఈ సర్వే నిర్వహణ బాధ్యతను స్వర్ణగ్రామ/స్వర్ణవార్డ్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. సర్వే నిమిత్తం సిబ్బంది గృహాలకు వచ్చినప్పుడు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని కోరారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, ఆదాయ ధృవీకరణ/ఉద్యోగ వివరాలు (ఉంటే), విద్య, ఆస్తులు, వాహనాల వివరాలు అందజేయాలని సూచించారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రయోజనాలు రద్దు కావచ్చని హెచ్చరించారు. జిల్లాలో ప్రతిరోజూ 30,000 కుటుంబాల సర్వే లక్ష్యంగా నిర్దేశించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో సుమారు 12 శాతం మాత్రమే పూర్తవుతున్నందున ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులు, అనుబంధ యూనిట్లలో విధులు నిర్వహిస్తున్న వారు అధికంగా ఉన్నందున అవసరమైన పత్రాలు అందించి సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 20.02.2026 మధ్యాహ్నం 01.00 గంటల నాటికి జిల్లాలో మొత్తం 7,29,662 కుటుంబాల్లో 5,30,962 కుటుంబాల సర్వే పూర్తై 72.77 శాతం పురోగతి నమోదైందన్నారు. మండలాల వారీగా గోకవరం (90.83%), పెరవలి (86.45%), నిడదవోలు (ఖ) (86.46%), కోరుకొండ (86.30%) వంటి మండలాలు అత్యధిక శాతం సాధించాయి. ఈ నెలాఖరు నాటికి 100 శాతం సర్వే పూర్తి లక్ష్యం దిశగా ప్రతి రోజు 30,000 వేల కుటుంబాలు లక్ష్యం నిర్ణయించడం జరిగిందన్నారు. ఆమేరకు క్షేత్ర స్థాయిలో పర్యటించే సిబ్బందికి అధికారులు ఇవ్వాలని కోరారు.

**తక్కువ పురోగతి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ ఆదేశాలు**

రాజమహేంద్రవరం రూరల్ (49.32%), నల్లజర్ల (57.15%), దేవరపల్లి (61.50%), రాజనగరం (64.88%) మండలాల్లో పురోగతి తక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా స్థాయి అధికారులకు కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సంబంధిత మండలాల అధికారులు, స్వర్ణగ్రామ/స్వర్ణవార్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి పెండింగ్ కుటుంబాల సర్వే వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలు అందుబాటులో ఉండి అవసరమైన సమాచారం, పత్రాలు సమర్పించడం ద్వారా ఈ సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి కుటుంబం సమగ్రంగా నమోదై సంక్షేమ పథకాల లబ్ధి అందుకునేలా అందరూ సహకరించాలని కోరారు.

# కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా అందిస్తున్న సేవలు ఎనలేనివి

**- మాచర్ల మండల విద్యాశాఖ అధికారులు కే కోటేశ్వరరావు,అల్లి సురేష్**




నేటి శుభోదయ 20 పల్నాడు జిల్లా మాచర్ల :మాచర్ల విద్యాశాఖ కార్యాలయం నందు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్నా జవాబు పత్రాన్ని మాచర్ల ఎంఈఓ1 కే.కోటేశ్వరరావు, ఎంఈఓ-2 అల్లి సురేష్ చేతుల మీదుగా ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాళ్లూరి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్డ్స్ సంస్థ బాలబాట ద్వారా గ్రామాలలో బాలబాటల పాఠశాలలు ఏర్పాటు చేయించి బాలబాట ఉపాధ్యాయుల ద్వారా దళిత,పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను ఉచితంగా అందిస్తూ,ఆర్థిక సహాయం చేస్తూ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ మోడల్ ప్రశ్న జవాబు పత్రాన్ని తయారు చేసి వారికి అవగాహన చేయటం జరుగుతుందని, దానిలో భాగంగానే పల్నాడు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మోడల్ ప్రశ్న,జవాబు పత్రాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని దళిత పేద, విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ దళిత పేద విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్, మాచర్ల మండల బాలబాట ఎస్ సి ఓ కుక్కమూడి యాకోబు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పైన ఫిబ్రవరి 23 నుంచి అంగన్వాడీల రిలే దీక్షలను జయప్రదం చేయండి

**- ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం పిలుపు**



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు రాష్ట్ర మూడు సంఘాల ఎఐటియుసి, సిఐటియు, ఐ ఎఫ్ టు యు అంగన్వాడి అనుబంధ సంఘాలు పిలుపుమేరకు 2019 నుండి అంగన్వాడి వేతనాలు పెరగలేదు అంగన్వాడీ వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించాము ఆ సమయం ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చారు, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంగన్వాడీల వేతనాలు పెంచాలని అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించాం అయినా నేటి వరకు అంగన్వాడీల వేతనాలు పెంచలేదు కనీసం ఈ బడ్జెట్ లో కూడా ఇస్తారేమో అని ఆశించాం కానీ ఇవ్వడం లేదు ఇంకా కొంతమందికి అర్హత ఉన్నా మినీ వర్కర్లు పదవ తరగతి పాస్ అయిన మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేట్ చేయలేదు. మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదు వీరు మినీ వర్కర్లు వర్కర్ ని హెల్పర్ పనిచేస్తున్నారు సెంటర్ నిర్వహణ. కావాల్సిన అనుభవం ఉంది కావున వారికి క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్డేట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటి అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికీ అమలు చేయలేదు 2025 డిసెంబర్ తర్వాత కొంతమంది సర్వీసులో ఉండి. రిటైర్డ్ అయ్యారు. కొంతమంది చనిపోయారు వారికి ఎటువంటి బెనిఫిట్ రావడం లేదు కావున ఈ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టే రిలే దీక్షకు సహకరించాలని మనవి ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నగరి ప్రాజెక్టు కార్యదర్శి రమణమ్మ ప్రాజెక్ట్ అధ్యక్షులు శాంతి శివగామి ఏఐటీయూసీ నాయకులు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

# దశాబ్దకాలంగా అభివృద్ధికి నోచుకోని రోడ్లు

**- నేడు అభివృద్ధి పరుగులు పెడుతుంది**
**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**





గుడివాడ, ఫిబ్రవరి 20 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. శుక్రవారం చిన్న కార్ల స్టాండ్ రోడ్ డ్రైనేజ్ మరియు రోడ్డును పరిశీలించి మున్సిపల్ ఇంజనీర్ అధికారులకు పలు సూచనలు చేశారు.దశాబ్దాలుగా ఏ అభివృద్ధికి నోచుకోని చిన్న కార్ల స్టాండ్ రోడ్ శరవేగంగా జరుగుతున్న పనులను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, నలంద స్కూల్ రోడ్డు జరుగుతున్న పనులు మరింత వేగవంతం చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించించారు.

# సీఎం వినుకొండ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





నేటి శుభోదయ 20పల్నాడు జిల్లా వినుకొండ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఈనెల 21వ తేదీన వినుకొండ పట్టణంలో పర్యటించనున్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఆయన విచ్చేసి, పట్టణంలో పారిశుధ్య పనులు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని లిప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గురువారం పర్యటన ఏర్పాట్లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సీఎం బహిరంగ సభ నిర్వహించనున్న చీరా గ్రౌండ్‌ను సందర్శించిన జీవీ వేదిక నిర్మాణం మరియు ప్రజల కోసం చేయాల్సిన సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం హెలికాప్టర్ దిగేందుకు సిద్ధం చేస్తున్న జూనియర్ కాలేజీ గ్రౌండ్‌ను పరిశీలించి భద్రతా పరమైన చర్యలపై ఆరా తీశారు. జూనియర్ కాలేజీ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ఆయన సందర్శించారు. జీవీ గారు మాట్లాడుతూ..పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా ఎస్పీ కృష్ణారావు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ చరిత్రలో ఏజెన్సీలోఅతి పెద్దవిరాళం!..

**- కూనవరం క్రికెట్ ట్రోఫీకి లక్ష రూపాయలు విరాళం!..**
**- బి.జె.పి.పార్టీనాయకులు,విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు!..**










వి.ఆర్.పురం,ఫిబ్రవరి20(నేటి శుభోదయ ప్రతినిధి)విశ్వహింధూ,ధర్మపరిరక్షణ రామ సేనఅధ్యక్షులు భారతీయజనతాపార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, కూనవరం ప్రైమరీ లీగ్ సీజన్1ట్రోఫీకి, 1,00000/- లక్షరూపాయలు విరాళంగాఅందించారు. అదేవిధంగా ఆదివాసి రేలా క్రికెట్ టీం కూనవరంవారికి 10,000/- పదివేలరూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంబాల శ్రీనివాసరావు,బృందం విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన పోలవరం జిల్లా ఇన్చార్జ్,కడబాల సుధా,హోజరయ్యారు, క్రికెట్ మేనేజ్మెంట్ వారికి కంబాల శ్రీనివాస్ రావు,తరఫునుండి లక్ష రూపాయలుచెక్ ని అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్, సీనియర్ నాయకులు నోముల రామారావు,పాయం వెంకయ్య, ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్ 21 ఫిబ్రవరి 2026, శనివారం


# కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం 36 గంటల దీక్షలను జయప్రదం చేయండి

## కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చిరుమామిళ్ల హనుమంతరావు



ఎన్టీఆర్ జిల్లా,వత్సవాయి, ఫిబ్రవరి 20(బేతురంగా, నేటి శుభోదయ) :వత్సవాయి మండల కేంద్రంలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 23, 24 జిల్లా కలెక్టరేట్ల ముందు జరిగే 36 గంటల దీక్షలను జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించిన సిహెచ్ హనుమంతరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా కౌలు రైతులను పట్టించుకోవట్లేదని కౌలు రైతుల కార్డులు ఇవ్వడానికి అనేకమైన షరతులు విధించారని ఇది కౌలు రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయడమేనని నూటికి 90% శాతం కౌలు చేసే రైతులకు ఏ విధమైన ప్రభుత్వ సహకారం అందించట్లేదని రుణాలు ఇవ్వట్లేదని ప్రభుత్వం చెప్పేదంతా నోటి మాటలు గానే ఉంటుందని కౌలు రైతులకు న్యాయం చేయాలని వారు సమస్యలు పరిష్కరించాలని విజయవాడలో జరిగే 36 గంటల దీక్షలను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు మండల అధ్యక్షులు కే.కోటయ్య, వెంకటరత్నం,వై రాంబాబు, ప్రసన్న, జాన్ కోటయ్య ,మస్తాన్, కిషోర్, బిక్షం,సిఐటియు నాయకులు బి.రాము పాల్గొన్నారు

# పూలగం గోపి, గోళ్ళ ఆదినారాయణ గార్లకు నివాళులర్పించిన - జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు





ఎన్టీఆర్ జిల్లా,పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 20(బేతురంగా, నేటి శుభోదయ) : పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామానికి చెందిన పూలగం గోపి గారు ఆకస్మిక మరణాన్ని చింతిస్తూ ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.అనంతరం జగ్గయ్యపేట పట్టణం 10 వార్డు యాదవ్ బజార్ కు చెందిన గోళ్ళ ఆదినారాయణ మరణించిన విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు రాష్ట్ర ఎంపీపీ సంఘం అధ్యక్షులు మార్కాపూడి గాంధీ, గ్రామ సర్పంచ్ కునుగుంట్ల రావులమ్మ-కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని హనుమంతరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జగ్గయ్యపేట పెనుగంచిప్రోలు, మండల బీసీ సెల్, సోషల్ మీడియా విద్యార్థి, అనుబంధ విభాగాల అధ్యక్షులు గుడికందుల సత్యనారాయణ పల్లెబోయిన ఉమారావు, బరిగెల వినోద్, ఆరే సాయి గోపి, మండల రైతు విభాగ కార్యదర్శి గోళ్ళ రామకృష్ణ, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కుంటముక్కల శ్రీను, గుమ్మ వెంకటేష్, కోనంగి నాగశివ, తదితరులు నివాళులర్పించారు

# అవధుల్లేని అభివృద్ధే ధ్యేయం..!

## టీడీపీ యువ నాయకులు గౌతమ్





మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఫిబ్రవరి 20; నేటి శుభోదయ : కూటమి ప్రభుత్వ హయంలో మాచర్ల నియోజకవర్గ పరిధిలో అవధుల్లేని అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రమిస్తున్నారని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక 27వ వార్డులోని రెహ్మానియా మసిజిద్ వీధిలో రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ముందుగా ముస్లీం సోదర్లతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., స్థానిక మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారని వివరించారు. మౌలిక వసతుల కల్పనకు గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచర్లకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నారని వెల్లడించారు. కుప్పంతో సమానంగా నియోజకవర్గానికి నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ముస్లీ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు కృష్ణారావు పాలెంలో భారీ స్థాయిలో ఆర్గానిక్ రైతోత్సవం

**-అన్నదాతలు, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోండి**
**-కార్యక్రమం విజయవంతానికి సమష్టిగా కృషిచేద్దాం**
**-22న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఎన్. టి. ఆర్ ఆర్గానిక్ రైతోత్స వం**
**-ఎన్. టి. ఆర్.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, ఫిబ్రవరి 20 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) కృష్ణారావుపాలెంలో భారీస్థాయిలో ఎన్టీఆర్ జిల్లా సేంద్రియ మేళా–ఆర్గానిక్ రైతోత్సవం జరగనుందని.. అన్నదాతలు, ప్రకృతి వ్యవసాయ ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. ఈ నెల 21న కృష్ణారావుపాలెం, 22వ తేదీన విజయవాడలో ఎన్టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవం జరగనున్న నేపథ్యంలో వీటికి చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి రెవెన్యూ, ప్రకృతి వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక తదితర సమన్వయ శాఖల అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు రైతులకు సామర్థ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ మేళాలో సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయ స్టాళ్లు కూడా ఉంటాయని, సేంద్రియ సాగుకు అవసరమైన ఉత్పాదితాల ప్రదర్శన ఉంటుందన్నారు. రైతు–నిపుణుల పరస్పర చర్చా వేదికల ద్వారా సందేహాల నివృత్తితో పాటు మేధోమథనానికి అవకాశం కల్పించినట్లు వివరించారు. ఇదేవిధంగా ప్రకృతి వ్యవసాయ రైతులు, వినియోగదారులు, సంస్థలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలోనూ ప్రకృతి వ్యవసాయ మేళాను నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రైతులు పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభించేలా మార్కెటింగ్ లింకేజీలు ఏర్పాటు చేయడంతో పాటు ఎంవోయూలపై అవగాహనతో పాటు అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి, మంచి ఫలితాలు వచ్చేలా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# ఏపీకి ప్రత్యేక స్టాంప్ చట్టం అవసరం

**-ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు - పాసుపుస్తకాలపై జగన్ తన ఫోటోలు వేసుకోవడం దారుణం -రాజముద్రతో కూటమి ప్రభుత్వం కొత్త పాసుపుస్తకాలు పంపిణీపై హర్షం : యార్లగడ్డ -ఒక ప్రభుత్వ హయంలో రికార్డులు ట్యాంపర్ చేసిన ఎంఆర్ఓ పై విచారణ జరపాలి : యార్లగడ్డ -కృష్ణా యూనివర్సిటీ భూమి కేటాయింపు ఫైలును వేగవంతం చేయాలి : యార్లగడ్డ**
**-జగన్ అసెంబ్లీకి రాకుండా 'మార్నింగ్ షో', 'మ్యాట్నీ షో' లాగా ముడేసి గంటల పాటు ప్రెస్ మీట్లు పెడుతున్నాడు**



విజయవాడ, ఫిబ్రవరి 20 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) రాష్ట్ర శాసనసభలో రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ల శాఖపై జరిగిన చర్చలో గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కీలక సూచనలు చేశారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగానికి 3,867 కోట్ల 52 లక్షల 29 వేల రూపాయలు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే, ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 1899 నాటి బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమలవుతోందని, దీనివల్ల రాష్ట్రానికి రావాల్సిన అదనపు ఆదాయం ఆగిపోతోందని ఆయన పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు తమ సొంత స్టాంప్ చట్టాలను సవరించుకుని అదనపు ఆదాయాన్ని పొందుతున్నాయని, ఉదాహరణకు రాజస్థాన్‌లో గో సంరక్షణ నిధి కోసం 10శాతం అదనపు స్టాంప్ డ్యూటీ వసూలు చేస్తున్నారని వివరించారు. ఏపీలో కూడా నిర్దిష్ట ఏపీ స్టాంప్ చట్టాన్ని తీసుకువస్తే, రాష్ట్ర ఖజానాకు ఏటా కనీసం 3,000 కోట్ల రూపాయల అదనపు ఆదాయం సమకూరుతుందని, దీనిపై సంబంధిత మంత్రి అధ్యయనం చేయాలని కోరారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, 19 మంది ముఖ్యమంత్రులు పరిపాలించిన ఈ రాష్ట్రంలో ఎవరికీ రాని ఆలోచన జగన్మోహన్ రెడ్డికి వచ్చిందని, ప్రజల ఆస్తులైన పాస్ బుక్కులపై తన ఫోటో వేసుకోవడం దారుణమని, దీనికి ఆయన సిగ్గుపడాలని విమర్శించారు. కృష్ణా బ్యారేజీ కట్టిన సర్ ఆర్థర్ కాటన్ గానీ, రైతులకు భూమి హక్కులు కల్పించిన థామస్ మన్రో గానీ తమ ఫోటోలు వేసుకోలేదని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజముద్రతో పాస్ బుక్కులు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియోజకవర్గంలోని మర్లపాలెం గ్రామాన్ని 22ఏ నుంచి తొలగించినందుకు మంత్రికి ధన్యవాదాలు చెబుతూనే, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే కృష్ణా యూనివర్సిటీ స్థాపన కోసం విజయవాడ రూరల్ మండలంలో 10 ఎకరాల భూమి కేటాయించామని, కలెక్టర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఆ ఫైలును త్వరితగతిన క్లియర్ చేయాలని మంత్రిని అభ్యర్థించారు. గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లో భూముల అన్యాక్రాంతంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో నరసింహారావు అనే ఎంఆర్ఓ రెండు మండలాల్లో ఉంటూ రికార్డులను ట్యాంపర్ చేశారని, లక్షల ఓట్లు ఉన్న ప్రాంతంలో భారీగా దోపిడీ జరిగిందని ఆరోపిస్తూ ఆయనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విజయవాడ రూరల్ మండలంలో విలేజ్ హెల్త్ సెంటర్లు కట్టడానికి కూడా స్థలం లేనంతగా ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వెంచర్లలో కలిసిపోయాయని వాపోయారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ దీనిపై విచారణకు ఆదేశించినా కమిటీ పని ప్రారంభించలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతిపక్ష హోదా కోరుతున్న జగన్మోహన్ రెడ్డికి , చట్టసభల నియమ నిబంధనలు, సాంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని విమర్శించారు. 'కౌల్ అండ్ షగ్దర్' రాసిన పార్లమెంటరీ ప్రాక్టీస్ బుక్ అమెజాన్‌లో 3,250 రూపాయలకు దొరుకుతుందని, ఆ పుస్తకాన్ని ఎమ్మెల్యేలందరికీ, ముఖ్యంగా జగన్ కి పంపిస్తే అది చదువుకుని హోదా గురించి అడగటం మానేస్తారని ఎద్దేవా చేశారు. జగన్ అసెంబ్లీకి రాకుండా బయట ప్రెస్ మీట్లు పెడుతూ 'మార్నింగ్ షో, మ్యాట్నీ షో'లలాగా మాట్లాడుతున్నారని, 10శాతం సీట్లు లేవు కాబట్టి ప్రతిపక్ష హోదా రాదని స్పష్టం చేశారు. గేట్ నెంబర్ 4 నుంచి రావడం అవమానంగా భావిస్తే, మాజీ ముఖ్యమంత్రిగా కనీసం గేట్ నెంబర్ 2 నుంచి అయినా వచ్చే అవకాశం కల్పిస్తే జగన్ సభకు వస్తారేమో పరిశీలించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# కృష్ణాజిల్లా కోపరేటివ్ బ్యాంకు సమ్మెకు సిపిఐ నాయకులు సంఘీభావం



(నేటి శుభోదయ న్యూస్ )ప్రతినిధి: తిరువూరు ఫిబ్రవరి 20 ఎన్టీఆర్ జిల్లా కృష్ణాజిల్లా కోఆపరేటివ్ బ్యాంకు ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా తిరువూరులోని బ్యాంకు సమ్మె ప్రాంగణానికి సిపిఐ నాయకులు చేరుకుని సంఘీభావం తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సిని వెంటనే ఇవ్వాలని, 2019 నుంచి ఉద్యోగం చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో కోబ్యాంకు సొసైటీలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ అండగా నిలబడి ఉద్యమాల్లో భాగస్వాములమవుతామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు చిలుకూరు వెంకటేశ్వరరావు, సిపిఐ తిరువూరు నియోజవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల మీద, సిపిఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎస్కె సుభాని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే జూలకంటి మంత్రం ..!

## టీడీపీ యువ నాయకులు గౌతమ్



మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 20 ; నేటి శుభోదయ :అభివృద్ధే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంత్రమని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక వినాయకుని గుట్టలోని 28, 29 వార్డులలో ఆయన పర్యటించారు. రూ. 1 కోటి, 39 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., వినాయకుని గుట్టలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని నేడు కూటమి ప్రభుత్వంలో ప్రజలు చూస్తున్నారన్నారు. గత వైసీపీ పాలనలో ఈ ప్రాంతాన్ని పట్టించుకునే నాథుడే లేరని.., దోచుకో.., పంచుకో.. దాచుకో అన్న తంత్రంతో పిన్నెల్లి సోదర్లు పాలన సాగించారని విమర్శించారు. కూటమి అధికారంలో వచ్చిన మొదటి రోజు నుంచే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాలను జోడెద్దుల పరుగులు పెట్టించేందకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగల రాంబాబు కుటుంబంకి రూ. 2,50,000/- ఆర్థిక సహాయం ప్రకటించిన వైయస్ జగన్ - కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన తన్నీరు నాగేశ్వరరావు



ఎన్టీఆర్ జిల్లా,జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20(బేతురంగా, నేటి శుభోదయం) :జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాంబాబు ఇటీవలకాలంలో ఇబ్రహీంపట్నం లో జోగి రమేష్ గారిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి విచ్చేసిన సందర్భంలో దొంగల రాంబాబు ఆ పర్యటనలో గుండెపోటుతో మరణించడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచింది.దీనిలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 2,50,000 (రెండు లక్షల యాభై వేలు రూపాయలు) ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ చెక్కును చిల్లకల్లు గ్రామంలోని దొంగల రాంబాబు నివాసంలో వారి కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) , జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి వైయస్సార్సీపి పార్టీ అండగా ఉంటుందని, భరోసా ఇచ్చారు, గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చురుకుగా పార్టీ కోసం కష్టపడి సేవలందించిన దొంగల రాంబాబు పార్టీకి దూరం అవటం చాలా బాధాకరం, వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సంపత విజిత, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్య , స్థానిక నాయకులు కుంచపు మోషే, గోళ్ళరామకృష్ణ, ఉబ్బల రంగ, గాలం గోపి తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు

## శ్రీ నందిని నృత్యాలయంలో షీ టీం అవగాహన సదస్సు

### - గుడ్ టచ్--బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన షీ టీం ఎస్ఐ హైమ




మంచిర్యాల ఫిబ్రవరి 20, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : మహిళలు, బాలికల భద్రత లక్ష్యంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ నందిని నృత్యాలయంలో శుక్రవారం విద్యార్థులకు గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి షీటీం ఎస్ఐ హైమ హాజరై విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ హైమ మాట్లాడుతూ, మహిళలపై వేధింపులు, ఆకతాయిల వేధింపులను అరికట్టడం షీ టీం ప్రధాన లక్ష్యమని తెలిపారు. బాలికలు, మహిళలు ఎలాంటి బెదిరింపులకు గురైనా భయపడకుండా ముందుకు రావాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను స్పష్టంగా వివరించి, అనుచిత ప్రవర్తన ఎదురైన వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలను వేధించినా, రోడ్డుపై అవమానకరంగా ప్రవర్తించినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 6303923700 నంబర్‌కు సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. అనంతరం నృత్యాలయ గురువు కల్పన ఎస్ఐ హైమను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, నృత్యాలయ గురువు కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే ఎంపీ





పులిచెర్ల, ఫిబ్రవరి 20,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం, మంగళంపేట శ్రీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారంమాజీ మంత్రి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో పూజలు చేశారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఎంపీకి టిటిడి అధికారులు, వేద పండితులు, గ్రామస్తులు స్వాగతం పలికారు.

## ?25 మందికి 15,52,000 ( 15 లక్షల,52 వేల రూపాయల) సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 20 (బేతురంగా,నేటి శుభోదయ) :జగ్గయ్యపేట పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 25 మంది ఇటీవల వివిధ అనారోగ్యాల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకుని డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం వారి మెడికల్ బిల్లులను స్థానిక వార్డు నాయకులు ద్వారా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వారి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. దాంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 15,52,000 (15 లక్షల 52 వేల) రూపాయల చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే తన నివాసంలో బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు వచ్చినప్పుడు ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ముఖ్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నూకల కుమార్ రాజా, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, గాజూ సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్, వార్డ్ కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, కృష్ణ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ యానాల గోపీచంద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, టిఎన్టియుసి నాయకులు కర్ల జోజి, కుకుట్ల రామలింగేశ్వర రావు, మాజీ కౌన్సిలర్లు మారేపల్లి శౌరి, కటికల అనిల్, గుంటూరు ప్రసాద్, చిలుకూరి కార్తీక్ , నున్న సాయి, ఉత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా భాస్కర్







పులిచెర్ల, ఫిబ్రవరి 20,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా పులిచెర్ల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల మండల అధ్యక్షులుగా 102 ఈ రామిరెడ్డిగారిపల్లి వి ఆర్ ఓ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మంగళంపేట వి ఆర్ ఓ భాస్కర్ కార్యదర్శిగా కల్లూరు-1 వి ఆర్ ఓ మౌనిక, కోశాధికారిగా అయ్యావాండ్లపల్లి వి ఆర్ ఓ మహేష్, సంయుక్త కార్యదర్శిగా వెంకటదాసరిపల్లి వి ఆర్ ఓ సుబ్బరామయ్య, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ తహసిల్దార్ జయసింహ, రెవెన్యూ అధికారుల సహకారంతో మండలంలో భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని వి ఆర్ ఓ ల సంక్షేమానికి సంఘం తరఫున ముందుంటామని అన్నారు.

## స్నేహానికి మారుపేరు, చిరునవ్వుతో పలకరించే వ్యక్తి శాయన గాంధీ

### - కూటమి నాయకులు, వైసిపీ నాయకులు




గుడివాడ, ఫిబ్రవరి 20 ( అజయ్ నారగాని-నేటి శుభోదయ ) స్నేహానికి మారుపేరు, ప్రతి ఒక్కరిని తన చిరునవ్వుతో పలకరించే వ్యక్తి శాయన గాంధీ అని కూటమి నాయకులు, వైసిపీ నాయకులు అన్నారు. శుక్రవారం విజయలక్ష్మి ఫ్రూట్స్ మార్చంట్స్ అధినేత శాయన గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తొలుత కూటమి నాయకులు నాయకులు వైసిపీ నాయకులు వాకర్స్ అస్సోసియేషన్, ఫ్రూట్ మార్కెట్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు,అధికారులు, బూరగడ్డ శ్రీకాంత్, శాయన రాజేష్,మండలి హనుమంతరరావు, గొర్ల శ్రీను, పాలేటి చంటి,ఆళ్ళ చెన్నకేశవరావు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, పలువురు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు కేక్ లు కట్ చేయించారు. స్నేహానికి మారుపేరుగా, అందరికి కావాల్సిన వ్యక్తి, మనసున్న మనిషి జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషకరమని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి సుధాకర్ అన్నారు. అనంతరం శాయన గాంధీ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల్లో పాల్గొని తనను అభినంధించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చి 1 న,సహస్ర గళ ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయనోత్సవం

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) :కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి కల్యాణ మహోత్సవాల సందర్భముగా వచ్చే మార్చి -1 వ తేది ఆదివారం కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాలకు చెందిన 20కి పైగా పాఠశాలల నుండి 1008 మంది చిన్నారులతో 11 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణ జరుగుచున్నది. కోరుకొండ మెయిన్ రోడ్డులో గల శ్రీ వల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించి కరపత్రం ఆవిష్కరణ శుక్రవారం కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా రామసేన కార్యాలయంలో నిర్వహించారు.

# ‘మాతృభాష పట్ల ప్రేమ తగ్గకూడదు. పిల్లలకు తెలుగులో చదవడం, రాయడం, మాట్లాడడం అలవాటు చేయడం మన బాధ్యత

## - తెలుగు రచయిత్రి శ్రీమతి ఉద్ధగిరి తులసి రాజేశ్వరి

## - నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు రచయిత్రి అద్భుత ‘కవితా మాల’..!



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : **దేశ భాషలందు తెలుగు లెస్స...!** భాష అనేది కేవలం సంభాషణ సాధనం కాదు; అది సంస్కృతి, భావోద్వేగం, చరిత్ర, మనుగడల సమ్మేళనం. ప్రపంచంలోని ప్రతి జాతికి వారి మాతృభాష ఎంత ప్రియమో, మనకు తెలుగు అంతే పవిత్రం. తెలుగు --- శ్రావ్యతలో సౌందర్యం, పదాలలో మాధుర్యం, వ్యాకరణంలో క్రమశిక్షణ, భావవ్యక్తీకరణలో అపారత కలిగిన భాష. “ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్” అనే బిరుదు పొందిన ఈ భాష, తన లాలిత్యంతో ప్రపంచాన్ని ఆకట్టుకుంది. నన్నయ నుండి తిక్కన, యర్రప్రగడ వరకు కవిత్రయం తెలుగు మహాభారతానికి జీవం పోశారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తెలుగు సాహిత్యం సువర్ణయుగాన్ని చూసింది. వేమన సత్యసూక్తులు, గురజాడ సామాజిక చైతన్యం, శ్రీశ్రీ విప్లవ కవిత్వం --- ఇవన్నీ తెలుగుభాష సామర్థ్యాన్ని ప్రతిబింబించిన అద్భుత శిఖరాలు. తెలుగు వ్యాకరణం ఒక శాస్త్రబద్ధమైన నిర్మాణం. అచ్చులు, హల్లులు సమన్వయంతో పలుకుబడికి సంగీతమయతను అందిస్తాయి. ఒకే భావాన్ని పలురకాలుగా పలకగల సౌలభ్యం ఈ భాష ప్రత్యేకత. ఇప్పటి కాలంలో ఆంగ్ల ప్రభావం పెరుగుతున్నప్పటికీ, మాతృభాష పట్ల ప్రేమ తగ్గకూడదు. పిల్లలకు తెలుగులో చదవడం, రాయడం, మాట్లాడడం అలవాటు చేయడం మన బాధ్యత. మాతృభాష మన ఆలోచనలకు మూలం. మన హృదయానికి దగ్గరైన మొదటి స్వరం. అందుకే ---

దేశ భాషలందు తెలుగు లెస్స అనేది కేవలం మాట కాదు, మన గౌరవ ప్రకటన.

**(అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా)**
**–ఉద్ధగిరి తులసి రాజేశ్వరి**
**రాజమహేంద్రవరం..**

### ‘ఓ తెలుగు తేజమా!..’

అల్లసాని అల్లికలో దాగిన ప్రబంధమా?
ఆదికవి అందించిన పంచమ వేదమా?
భక్తిరసాన్ని పండించిన పోతన భాగవతమా!
శ్రీనాధుని సిరా పలికిన శృంగార నైషధమా!
కృష్ణశాస్త్రి కలమున జారిన భావ మాధుర్యమా!
తెనాలి రామకృష్ణుల హాస్య చమత్కారమా!
వేమన ప్రసాదించిన సామాజిక సుభాషితమా!
గురజాడ వారి కన్యాశుల్క సంస్కరణ సందేశమా!
దాశరథి గర్జించిన జాతీయ జ్వాలమా!
శ్రీశ్రీ అభ్యుదయ జ్వాలల మహాప్రస్థానమా!
విశ్వనాథుని వేయిపడగలు సామాజిక చైతన్యమా!
సినారె చతురత విరిసిన సృజనాత్మక విశ్వంభరామా!
అమ్మ ఒడిలో వినిపించిన తొలి స్వరమై,
సృష్టిని నడిపించే ఓంకార నాదమై,
శాశ్వతంగా ప్రకాశించుమా ---
ఓ తెలుగు తేజమా!

**(అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా)**
**ఉద్ధగిరి తులసి రాజేశ్వరి**
**రాజమహేంద్రవరం**

# బూరుగుపూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర పై మండిపడ్డ జగ్గంపేట నియోజకవర్గం టిడిపి నేతలు



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 నేటి శుభోదయ :జగ్గంపేట లో స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బూరుగు పూడి మాజీ సర్పంచ్ పాఠం శెట్టి సూర్యచంద్ర మండిపడ్డారు. ముఖ్యంగా నిన్నటి రోజు విలేకరుల సమావేశంలో సూర్యచంద్ర మాట్లాడుతూ అవినీతి నిరూపిస్తా కాలువలు కొలుద్దాం రండి అంటూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపైన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పైన పదేపదే అసత్య ఆరోపణలు చేస్తూ తన అవినీతిని కప్పిపెట్టుకుని పదే పదే నిందలు వేయటం సరికాదని జగ్గంపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత నియోజకవర్గాన్ని 40 సంవత్సరాలుగా నాలుగు సార్లు శాసనసభ్యుడిగా అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక వ్యక్తి జ్యోతుల నెహ్రూ అని అన్నారు. ముఖ్యంగా 2005 నుంచి పోలవరం కాలవ ఏర్పడిన దగ్గర్నుండి జెసిబి లు ట్రాక్టర్లు తో మట్టిని తోలుకుంటున్నారని అంతేకాకుండా సూరంపాలెం గొల్ల మెట్ట ను గత వైసిపి ప్రభుత్వం అప్పటి కలెక్టర్ మురళీధర్ రెడ్డి కాకినాడ కు 23 వేల లారీల మట్టిని తోలడం జరిగిందని అదేవిధంగా ఇళ్ల నిర్మాణాని పునాదులకు వ్యవసాయాన్ని మెరక చేసుకునేందుకు అనేకమంది మట్టి తోలుకుంటున్నారని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచితం ఇసుక విధానాన్ని తీసుకొచ్చి సామాన్యులను ఆదుకుంటుందని గత ప్రభుత్వంలో ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల దగ్గర నుండి అందరూ ఇబ్బందులు గురి అవ్వడం నీకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. గురువింద గింజ మాదిరిగా నువ్వు దేశ విదేశాల్లో జనసేన పార్టీలో జనసైనికుల దగ్గర నుండి విరాళాలు సేకరించి ఇంటింటికి గ్లాసు మొక్క పంపిణీ చేశానని ముసుగులో కోట్లాది రూపాయలు దోచుకున్నావని ఆ డబ్బులు మీ కుటుంబ సభ్యులందరి బ్యాంక్ అకౌంట్ లో ఉన్నాయని అవన్నీ ముందు బయట పెట్టాలని నీ కొడుకులను ఎంబిబిఎస్ ఏ విధంగా చదివిస్తున్నావో ప్రజలకు వివరించాలని గత మూడుసార్లు సర్పంచ్ గా బూరుగు పూడి గ్రామాన్ని ఏ విధంగా దోచుకున్నావో ప్రజలందరికీ తెలుసని వారు అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తీర్చుకుని జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి మాట్లాడు అని నువ్వు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలకు జ్యోతుల నెహ్రూ గురించి తెలిసినని నువ్వు నీ స్వలాభం కోసం వేరే పార్టీలు మారాలనే ఉద్దేశంతోనే మా నాయకుడిని కావాలని విమర్శిస్తున్నామని ఇప్పటికైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేదంటే ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, జీను మణిబాబు, వీరంరెడ్డి కాశి బాబు, పిల్లా చంటిబాబు, రేఖ బుల్లి రాజు, అడబాల భాస్కరరావు, బుర్రి సత్తిబాబు, ఉంగరాల రాము, దేవరపల్లి మూర్తి, కుంచే రాజా, బస్వ చినబాబు, రాయి సాయి, సాంబతుల చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో 20 సంవత్సరాల్లో ముగ్గురు ఎమ్మెల్యేలు 1000 కోట్లు దోచేశారు

## జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మరోతి శివగణేష్




కాకినాడ జిల్లా, జగ్గంపేట ఫిబ్రవరి 20 నేటి శుభోదయ : గత ఇరవై సంవత్సరాల నుండి జగ్గంపేట ఎమ్మెల్యే లుగా ఎన్నుకోబడిన ముగ్గురు ఎమ్మెల్యేలు తోట నరసింహం, జ్యోతుల చంటిబాబు,జ్యోతుల నెహ్రూ లు ఇసుక,మట్టి,చెరువులు కబ్జా,కాలుష్య పరిశ్రమలకు అనుమతులు మరియు నిర్వహణ, ప్రభుత్వ ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోలులో సగానికి సగం కమిషన్లు, మానవ ప్రాణాలను హరించే గుమ్మల దొడ్డి అస్సాగో కాలుష్య పరిశ్రమ, జగ్గంపేటలో దేవి ఫిషరీస్, మామిడాడలో రాజ్యలక్ష్మి మెరైన్స్ మరియు ఎల్లమెల్లి గ్రామంలో పరిమితిని దాటి లోతులో హై ఫ్రీక్వెన్సీ బ్లాస్టింగ్ వల్ల కొన్ని వేల బోరు బావులు కూలిపోయే దానికి కారణమైన జెట్టి గ్రానైట్స్ కు అనుమతులు, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ కొనుగోలు చేసే రైస్ మిల్లర్స్ ను కాపాడడం, కొలతలతో మోసం చేసే పెట్రోల్ డీజిల్ బంకులను కాపాడడం, ఇసుక మట్టి అక్రమ రవాణా, చారిటీల పేరుతో సొమ్ములు వసూలు, ఏలేరు, పుష్కర, మల్లవరం ఎత్తిపోతల పథకం తదితరుల కాంట్రాక్టర్లు దగ్గర నుండి అధిక మొత్తంలో వసూళ్లు, బ్రాందీ షాపుల నుండి వసూళ్లు, జగ్గంపేట వాసుదేవ నగర్ ప్రభుత్వ భూమికి అనుమతుల మంజూరు, కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఆరు ఎకరాల ల్యాండ్ అపహరణ, జగ్గంపేట పశువుల సంత నుండి వసూళ్లు, పోలవరం, పుష్కర కాలువల మట్టి దందా, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లలో ఉద్యోగాలకి 10 లక్షల చొప్పున సొమ్ము వసూళ్లు తదితర అవినీతి అక్రమ వసూళ్లతో పైన తెలిపిన మాజీ మరియు తాజా ముగ్గురు ఎమ్మెల్యేలు వెయ్యి కోట్ల రూపాయలు జగ్గంపేట నియోజకవర్గం లో దోచేశారు అని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్ నేడు స్థానిక టౌన్ హాల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు

తోట నరసింహం, జ్యోతుల చంటిబాబు, జ్యోతుల నెహ్రూలు వారి నిజాయితీని నిరూపించుకోవాలంటే.... గుమ్మలదొడ్డి అస్సా గో పరిశ్రమ నుండి, జగ్గంపేట దేవి ఫిషరీస్ నుండి, మామిడాడ రాజ్యలక్ష్మి మెరైన్స్ నుండి, ఎల్లమెల్లి జెట్టి గ్రానైట్స్ నుండి, జగ్గంపేట బాలాజీ రైస్ మిల్లర్స్ నుండి అక్రమంగా ఏ విధమైన ఆర్థికలబ్ది పొందలేదని వారికి నచ్చిన దైవం పైన వారి బిడ్డలు సాక్షిగా ప్రమాణం చేసి వారి నిజాయితీని నిరూపించుకోవాలని జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ డిమాండ్ చేశారు మరియు సవాలు చేశారు. ప్రమాణానికి సిద్ధపడనీ పక్షంలో అవినీతికి పాల్పడి నట్లేనని ప్రజలు భావిస్తారని అన్నారు. 20 సంవత్సరాలుగా ప్రతిపక్షంలో ఉండి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే దానికి వేలకోట్ల ఆర్థిక సామర్థ్యం కలిగిన పారిశ్రామిక వేత్తలతో ప్రజల తరపున పోరాడుతున్న మరోతి శివ గణేష్ అనే నాకు జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి పౌరుడు నెలకు 100 రూపాయలు గౌరవ వేతనం నన్ను మీరందరూ ఆశీర్వదించి చట్టసభకు పంపించే వరకు అందించాలని శివ గణేష్ మీడియా ద్వారా జగ్గంపేట నియోజకవర్గం ప్రజలను అభ్యర్థించారు. గౌరవ వేతనం వంద రూపాయల సొమ్మును నా ఫోన్ నెంబర్ 996365589 కు ఫోన్ పే చేయవలసిందిగా శివ గణేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగ్గంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నక్క సత్యనారాయణ, గండేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేదురి భాస్కరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నకిరెడ్డి విష్ణు చక్రం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడ చైతన్యకుమార్, గోకవరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏగుపాటి మహేష్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలి

## సారవంతమైన వ్యవసాయ భూములు కాపాడాలి.... ఢిల్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 20 నేటి శుభోదయ : రైతుల ప్రయోజనాల దృష్ట్యా.. ఢిల్లీలో ‘నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్’ కి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. కాకినాడ జిల్లాలో రామవరం - తాళ్ళూరు గ్రామాల మధ్య ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు (10.45 కి.మీ)ను పునఃసమీక్షించాలని, ఇప్పటికే పలుమార్లు భూసేకరణలో పోలవరం కాలువకు, పురుషోత్తపట్నం పైప్ లైన్, పుష్కర కాలువకు, విశాఖ విస్కో పైప్ లైన్, పెట్రోలు డీజిల్ పైప్ లైన్, హై టెన్షన్ విద్యుత్ టవర్ల వల్ల వందలాది ఎకరాలు సారవంతమైన భూమిని కొల్పోయిన కొన్ని వందల రైతుల కుటుంబాల నిరాశ్రయులయ్యారని మళ్లీ ఇప్పుడు 154.93 ఎకరాల సారవంతమైన ఎక్వేర్ చేయడం వల్ల సారవంతమైన వ్యవసాయ భూములు కోల్పోతారని ఈ గ్రామాలలో బైపాస్ బదులు పాత ఫ్లేవర్లు బ్రిడ్జి తీసి స్తంభాలతో కూడిన ఎలిమినేటెడ్ ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసి రైతులకు జీవనోపాధి కల్పించాలని వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేయటం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర పౌర విమానాయాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా కలిసి ఈ సమస్యపై వినతిపత్రం అందజేయగా ఆయన కేంద్ర మంత్రి నితిన్ గత్కారికి వివరించి సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉచిత న్యూరో పతి వైద్య శిబిరం

## - ఉచితంగా మందులు పంపిణీ

## - నరాల బలహీనతను అశ్రద్ధ చేయవద్దు ప్రముఖ డాక్టర్ గాంధీ



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20 ( బేతురంగ , నేటి శుభోదయ) : జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ సహజ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో ఉచితంగా న్యూరో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి పైగా నరాలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. జగ్గయ్యపేట లోని శ్రీ సహజ నర్సింగ్ హోమ్ (గాంధీ హాస్పిటల్) లోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ గాంధీ మాట్లాడుతూ ఉచిత న్యూరోపతి వైద్య శిబిరం భయను తిరుపతి టిక్స్ ద్వారా ఉచిత క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపుకు సుమారుగా 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయడం జరిగింది అని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హాస్పటల్ ఫౌండర్ దేవిశెట్టి అనిల్ కుమార్ హాస్పటల్ మేనేజ్మెంట్ ఉపేంద్ర రావు గుప్తా హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

# సినిమా న్యూస్



## రష్మిక అమ్మాయిని లవ్ చేస్తుందా?



బాలీవుడ్‌లో ఒకప్పుడు సెన్సేషన్ క్రియేట్ చేసిన కాక్ టెయిల్ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ వస్తోంది. షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కాక్ టెయిల్ 2 మీద సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో నటీనటుల పాత్రల గురించి వస్తున్న ఒక వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని అందరూ అనుకుంటున్న తరుణంలో ఒక షాకింగ్ లీక్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో రష్మిక మందన్న, కృతి సనన్ స్వలింగ ప్రేమికులుగా కనిపించబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. బాలీవుడ్ మీడియాలో వస్తున్న ఈ వార్త విన్న అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురవుతున్నారు.

ఒకవేళ ఇదే నిజమైతే రష్మిక కెరీర్‌లో ఇది ఒక మోస్ట్ ఛాలెంజింగ్ రోల్ అవుతుందని చెప్పాలి. ఇలాంటి వెరైటీ కాన్సెప్ట్‌తో సినిమా వస్తుండటంతో అంచనాలు అప్పుడే పెరిగిపోయాయి. మొదటి పార్ట్‌లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొనే, డయానా పెంటీ మధ్య నడిచే లవ్ స్టోరీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. దానికి భిన్నంగా హోమీ అదజానియా ఈ సీక్వెల్‌ను చాలా బోల్డ్‌గా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జనరేషన్ లో మారుతున్న రిలేషన్షిప్స్ నేపథ్యంలో ఈ కథ సాగబోతోందట. లవ్ రంజన్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి కావడంతో ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. యూరప్, ఢిల్లీ వంటి ప్రాంతాల్లో షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న ఈ మూవీని సెప్టెంబర్ 2026లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కృతి సనన్ కూడా ఈ సినిమా విజువల్స్ చాలా ఫ్రెష్‌గా ఉండబోతున్నాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. నేటి తరం ఆలోచనలకు తగ్గట్టుగా ఈ సినిమా ఉంటుందని హింట్ ఇచ్చారు. అయితే రష్మిక పాత్ర గురించి వస్తున్న ఈ రూమర్ల మీద చిత్ర యూనిట్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. బాలీవుడ్ పోర్టల్స్ లో మాత్రం ఈ వార్త తెగ హల్చల్ చేస్తోంది. షాహిద్ కపూర్ పాత్ర కూడా ఇందులో చాలా విభిన్నంగా ఉంటుందని సమాచారం. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ మీద అటు బాలీవుడ్ తో పాటు ఇటు టాలీవుడ్ ఆడియన్స్ లో కూడా క్యూరియాసిటీ నెలకొంది. సెప్టెంబర్ రిలీజ్ కాబట్టి ఇంకా చాలా టైమ్ ఉంది. ఈ లోపు సినిమా నుంచి వచ్చే టీజర్ లేదా ట్రైలర్ తో రష్మిక క్యారెక్టర్ మీద ఉన్న సస్పెన్స్ వీడే ఛాన్స్ ఉంది. కేవలం రూమర్లతోనే ఇంత బజ్ క్రియేట్ అవుతుందంటే, ఇక ప్రమోషన్లు మొదలైన తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రష్మిక ఈ బోల్డ్ స్టెప్ తీసుకుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

## ప్రభాస్‌కి మొదటిసారి లవ్‌లో పడాలనిపించిందట



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఒక చిన్న సినిమాను ఇంతలా ప్రశంసించారంటే, ఆ సినిమాలో ఏదో ఒక మ్యాజిక్ ఉందనే చెప్పాలి. సంతోష్ శోభన్ నటించిన తాజా చిత్రం -కపుల్ ఫ్రెండ్లీ- గురించి ప్రభాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జీవితంలో మొదటిసారి తనకు లవ్ లో పడాలనిపించిందని ప్రభాస్ అన్నారు. లవ్ లో పడాలనిపించేంతగా ఈ సినిమాలో ఏం ఉందో? ప్రభాస్ కి ఏం నచ్చిందో కానీ, అందరినీ థియేటర్ కి వెళ్లి సినిమా చూడమంటున్నాడు. లేదంటే ఎంతో కొంత మిస్ అయిపోతారని మూవీకి కితాబిచ్చేసాడు..హీరో సంతోష్ శోభన్, హీరోయిన్ మానస వారణాసి, దర్శకుడు చంద్ర అందరితో కలిసి ప్రభాస్ ప్రమోషన్ లో పాల్గొన్నాడు. అన్నా అంటూ ఆప్యాయంగా పిలుస్తూ సంతోష్ సరదాగా చాలా విషయాలను ముచ్చటించారు.

అయితే లవ్ లో పడాలి అని ప్రభాస్ కి ఎందుకు అనిపించింది అంటే.. సాధారణంగా ప్రభాస్ యాక్షన్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. కానీ ఆయనకు క్లీన్ లవ్ స్టోరీస్ అంటే చాలా ఇష్టం. కపుల్ ఫ్రెండ్లీ చూసిన తర్వాత ఆ సినిమాలో ఉన్న నిష్కల్మషమైన ప్రేమ, కథాంశం, బ్యాక్‌డ్రాప్ ఆయనకు బాగా నచ్చాయట. చాలా కాలం తర్వాత ఇంత హాయిగా అనిపించే లవ్ స్టోరీ చూశాను.. సినిమా చూస్తుంటే మళ్ళీ లవ్‌లో పడాలనిపిస్తోంది అని సరదాగా వ్యాఖ్యానించారు. సంతోష్ శోభన్ మీద ప్రత్యేక అభిమానం.. సంతోష్ శోభన్ తండ్రి దివంగత దర్శకుడు శోభన్ ప్రభాస్‌తో -వర్షం- వంటి బ్లాక్ బస్టర్ హిట్ తీశారు. ఆ కృతజ్ఞతతో ప్రభాస్ ఎప్పుడూ సంతోష్ శోభన్ సినిమాలకు మద్దతుగా నిలుస్తారు. ఈ సినిమాను ప్రభాస్ హోమ్ బ్యానర్ లాంటి యువీ క్రియేషన్స్ అసోసియేషన్‌లో నిర్మించడం విశేషం. కేవలం ప్రేమ మాత్రమే కాదు.. మధ్యతరగతి కుటుంబాల ఆశలు, ఆశయాలను దర్శకుడు బాగా చూపించారని ప్రభాస్ మెచ్చుకున్నారు.

## ట్రెండీ లుక్‌తో మైండ్ బ్లాక్ చేసిన ప్రియాంక చోప్రా



గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా తన కొత్త హాలీవుడ్ మూవీ -ది బ్లఫ్- ప్రెస్ టూర్ లో బిజీబిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈనెల 25న విడుదలవుతుండగా [illegible] అదరగొడుతోంది. పీసీ లేటెస్ట్ ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తాజా ఫోటోషూట్ లో వైట్ అండ్ వైట్ కో-ఆర్డ్ సెట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దుస్తుల డిజైన్ ని విశ్లేషిస్తే, ప్రెస్ టూర్ మొదటి రోజు కోసం ప్రియాంక ఒక క్లాసీ వైట్ బ్లేజర్.. దానికి మ్యాచింగ్ అయ్యే వైట్ వైడ్-లెగ్ ట్రౌజర్స్‌ని ఎంపిక చేసుకుంది. ఇది చాలా పవర్‌ఫుల్ ఎలివేషన్ తో ప్రొఫెషనల్ లుక్‌ని ఇస్తూనే పీసీఆమెలోని ఫ్యాషన్ ఐకాన్‌ను ఎలివేట్ చేసింది. ఈ వైట్ లుక్‌కు కాంట్రాస్ట్‌గా నిమల్ గోల్డ్ జ్యువెలరీ, స్టైలిష్ సన్ గ్లాసెస్ ధరించింది. ముఖ్యంగా పీసీ థై స్లిట్ ఎలివేషన్ ఉన్న గౌన్, ఇన్నర్ అందాలను ఆవిష్కరించే స్టైల్ యూత్ కి కనెక్టయింది. ప్రియాంక ఈ ఫోటోలను షేర్ చేస్తూ తన సినిమా థీమ్ అయిన చపైరేట్ కోర్‌ను కూడా ప్రస్తావించింది. సినిమా కాన్సెప్ట్ ప్రకారం.. ఇందులో ఒక సముద్రపు దొంగ పాత్రలో పీసీ నటిస్తోంది. కాబట్టి ప్రెస్ టూర్ లో కూడా ఆ పైరేట్ వైబ్‌ని (లెదర్, బూట్స్, లేదా అడ్వెంచరస్ ఎలిమెంట్స్) తన మోడ్రన్ డ్రెస్సింగ్‌లో మిక్స్ చేస్తోంది.

## ఓజీ యాంకర్ ఓటీటీ ఎంట్రీ ఇచ్చేస్తోంది!



బుల్లితెరపై యాంకర్లుగా తనదైన స్టైల్లో కార్యక్రమాలని రక్తికట్టించిన వాళ్లు చాలా మందే ఉన్నారు. సుమ నుంచి శ్రీముఖి వరకు ఇప్పటికి బుల్లితెరపై తమ సత్తా చాటుకుంటున్నారు. అయితే ఇందులో చాలా మంది వెండితెరపై కూడా మెరుస్తున్న విషయం తెలిసిందే. బుల్లితెర నుంచి వెండితెరపైకి అరంగేట్రం చేసిన వాళ్లలో అనసూయ, ఝాన్సీ మాత్రమే ఫుల్ టైమ్ యాక్టర్స్‌గా వ్యవహరిస్తూ క్రేజీ సినిమాల్లో నటిస్తోంది. సుమ, శ్రీముఖి, రష్మీ గౌతమ్ అప్పుడప్పుడు అవకాశాలని బట్టి మెరుస్తున్నారు. స్రవంతి ఈ మధ్య సినిమాల్లో నటించడం మొదలు పెట్టింది. అయితే వీరందరికంటే ముందే సినిమాల్లోకి ప్రవేశించి ఆకట్టుకున్న క్రేజీ యాంకర్..ఓజీ యాంకర్ ఉదయభాను. తనదైన గ్లామర్‌తో బుల్లితెర ప్రేక్షకుల్ని అలరించి వెండితెరపై కూడా అరంగేట్రం చేసింది. పీపుల్ స్టార్ ఆర్.నారాయణమూర్తి నటించి డైరెక్ట్ చేసిన -ఎర్రసైన్యం- సినిమాతో 90వ దశకంలో సంచలనం సృష్టించిన ఉదయభాను ఆ తరువాత కొంత విరామం తీసుకుని తనకు నచ్చిన సినిమాల్లో మాత్రమే నటించడం మొదలు పెట్టింది. ఇప్పుడు ఓటీటీ బాటపడుతోంది. ఉదయభాను నటిస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ -డాటర్ ఆఫ్ ప్రసాదరావు-. రాజీవ్ కనకాల, వాసంతి, గాయత్రి భార్గవి, శ్రీరామ్ వెంకట్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కూతురి కోసం తపనపడే ఓ తండ్రి కథగా క్రైమ్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో దీన్ని రూపొందించారు. ఇందులో ఉదయభాను పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతోంది. అమ్మాయి మిస్సింగ్ మిస్టరీగా మారడంతో ఆ కేసుని ఛేదించే పోలీస్ ఆఫీసర్‌గా ఉదయభాను కనిపించనుంది. పోలూరు కృష్ణ దీనికి దర్శకుడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ 5లో ఫిబ్రవరి 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ట్రైలర్‌ని విడుదల చేశారు. -అమ్మికి ఏమైందో అని భయంగా ఉంది రమేషా- అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. కూతురంటే అమితమైన ఇష్టం, ప్రేమ ఉన్న తండ్రిగా రాజీవ్ కనకాల నటించారు. ఆయనకు కూతురిగా -ఛ90-ం ఫేమ్ వాసంతిక కీలక పాత్రలో నటించింది. కథ మొత్తం తన మిస్సింగ్ చుట్టే తిరుగుతుంది. కూతురంటే అమితమైన ఇష్టమున్న తండ్రి, తండ్రి అంటే అపారమైన ప్రేమ ఉన్న కూతురు మధ్య సాగే క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .